పోచమ్మమైదాన్: చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద బతుకమ్మ ఆడుతున్న మేయర్ సుధారాణి, ఉర్సు రంగలీలా మైదానంలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, నర్సంపేట పట్టణంలో, నల్లబెల్లిలో బతుకమ్మ పేరుస్తున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

వాడవాడంతా పూల వనమాయే..

ఊరి చెరువేమో పూల తోటాయే..

- ఘనంగా సద్దుల బతుకమ్మ వేడుకలు
- జిల్లావ్యాప్తంగా అంబరాన్నంటిన సంబురాలు
- ఆటాపాటలతో అలరించిన ఆడబిడ్డలు
- కొంత నిరుత్సాహపర్చిన వర్షం

నమస్తే తెలంగాణ నెట్‌వర్క్: వాడవాడంతా ఓ పూల వనమాయే.. ఊరి చెరువేమో ఓ పూల తోటాయే.. అంటూ సాగే బతుకమ్మ పాటలతో గురువారం జిల్లా మార్మోగింది. సద్దుల బతుకమ్మ సందర్భంగా పల్లె పట్నం పూల వనాలుగా మారాయి. ఉదయం తీరొక్క పూలతో పేర్చిన బతుకమ్మలను సాయంత్రం వేళ ఆడబిడ్డలు ప్రధాన కూడళ్లకు డప్పుచప్పుళ్ల మధ్య తీసుకొచ్చి ఒకచోట చేర్చారు. అనంతరం బతుకమ్మల చుట్టూ తిరుగుతూ తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలు ఉట్టిపడేలా ఉయ్యాల పాటలకు నృత్యాలు చేస్తూ అలరించారు. రాత్రి వరకూ ఆడిపాడి అనంతరం చెరువులు, కుంటలు, నీటి కొలనుల్లో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. తర్వాత ముత్తయిదువులు వాయినాలు ఇచ్చిపుచ్చుకొని ఇండ్లకు చేరుకున్నారు. అధికారులు, నిర్వాహకులు ఆట స్థలాల్లో ఏర్పాట్లు చేశారు. వరంగల్ ఉర్సు రంగలీలా మైదానంలో బతుకమ్మ సంబురాలు అంబరాన్నంటాయి. కలెక్టర్ సత్య శారద హాజరై మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. 41వ డివిజన్ మెట్టు దర్వాజ వద్ద ఉన్న రాణిరుద్రమదేవి బతుకమ్మ ఆట స్థలంలో మహిళలు ఆడిపాడారు. 43వ డివిజన్‌లోని బెస్తం చెరువు వద్ద బతుకమ్మ వేడుకలు జరిగాయి. ఖానాపురం మండలవ్యాప్తంగా సద్దుల బతుకమ్మ వేడుకలు నిర్వహించి మళ్లీ రావమ్మా బతుకమ్మా అంటూ సాగనంపారు. వర్ధన్నపేట పట్టణంలోని రామాలయం వద్ద ఉన్న రామ్‌లీలా మైదానంలో సద్దుల బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. మండలవ్యాప్తంగా మహిళలు బతుకమ్మ వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకున్నారు. పర్వతగిరి మండలంలో మహిళలు ఉయ్యాల పాటలు పాడుతూ కోలాటం ఆడారు. గంగమ్మ, గౌరమ్మ తల్లులకు ప్రత్యేక పూజలు చేశారు. పర్వతగిరిలో మొదటి మూడు ఉత్తమ బతుకమ్మలకు రూ. 3,116, రూ. 2,116, రూ. 1,116 నగదు ప్రోత్సాహం అందించారు. నర్సంపేట పట్టణంతోపాటు మండలంలో సద్దుల బతుకమ్మకు వర్షం ఎఫెక్ట్ ఏర్పడింది. మహిళలు, చిన్నారులు వర్షంలోనూ బతుకమ్మ ఆటలు ఆడారు. వరంగల్ స్టేషన్‌రోడ్‌లోని ఎస్2 గ్రౌండ్, మహేశ్వరి గార్డెన్, శ్రీరామలింగేశ్వర ఆలయ ఆవరణ, సాయినగర్‌కాలనీ, బృందావన్‌కాలనీలో మహిళలు బతుకమ్మ పాటలు పాడుతూ ఆడారు. గీసుగొండ మండలంతోపాటు గ్రేటర్ వరంగల్ 15, 16వ డివిజన్లలో సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మరియపురంలో జరిగిన బతుకమ్మ వేడుకల్లో మాజీ సర్పంచ్, నిర్మల బైడింగ్ అధినేత అల్లం బాలిరెడ్డి పాల్గొన్నారు. చెన్నారావుపేటలో మహిళలు బతుకమ్మలతో వెళ్తుండగా ఒక్కసారిగా వర్షం రావడంతో సిద్ధేశ్వరాలయం, మరికొందరు పక్కనే ఉన్న పెట్రోల్ బంక్ ఆవరణలో బతుకమ్మ ఆడారు. వర్షం తగ్గడంతో బతుకమ్మ ఆట స్థలానికి వెళ్లి పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. నెక్కొండ మండలంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు ప్రశాంత వాతావరణంలో జరిగాయి. రాయపర్తి మండలంలోని 40 గ్రామ పంచాయతీల పరిధిలో సద్దుల బతుకమ్మ వేడుకలను ప్రజలు కనులపండువగా జరుపుకున్నారు. బతుకమ్మలతో బయల్దేరే సమయానికి మండలవ్యాప్తంగా భారీ వర్షంతో రహదారులన్నీ చిత్తడిగా మారడంతో మహిళలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. దుగ్గొండితో పాటు మండలంలోని గిర్నిబావి, నాచినపల్లి, మల్లంపల్లి తదితర గ్రామాల్లో ఉయ్యాల పాటలు పాడి బతుకమ్మలను గంగమ్మ ఒడికి చేర్చారు. వరంగల్ దేశాయిపేటలోని చిన్న వడ్డేపల్లి చెరువు కట్ట, కొత్తవాడ తోట మైదానంలో సద్దుల బతుకమ్మ సంబురాలు జరిగాయి. మహిళలు డీజే పాటలకు నృత్యాలు చేశారు. అనంతరం బతుకమ్మలను గంగమ్మ ఒడికి చేర్చి వీడ్కోలు పలికారు. వేడుకల్లో కలెక్టర్ సత్య శారద, మేయర్ గుండు సుధారాణి, కార్పొరేటర్ కావటి కవిత, కార్పొరేటర్ సురేశ్‌కుమార్ జోషి పాల్గొన్నారు. కాగా, వర్షం చిరుజల్లులతోనే బంద్ కావడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సంగెం మండలంలో సద్దుల బతుకమ్మ వేడుకలకు వరుణుడు అడ్డుపడ్డాడు. మహిళలు వర్షంలో తడుచుకుంటూ ఆట స్థలానికి వెళ్లారు. వర్షంలోనే ఆడిపాడి ఇండ్లకు చేరుకున్నారు. మొండ్రాయిలో ఉత్తమ బతుకమ్మలకు, కోలాటం ఆడిన మహిళలకు బహుమతులు అందజేశారు. ఖిలావరంగల్ మధ్యకోటలోని ఖుష్‌మహల్ ప్రాంగణం, పడమర కోట మెట్టు దర్వాజ వద్ద రాణి రుద్రమదేవి బతుకమ్మ ఉత్సవ కమిటీ, తూర్పు కోట, శివనగర్‌లోని సద్దుల బతుకమ్మ ఆట స్థలం, రామాలయం, మెట్లబావి, విలీన గ్రామాలైన ఆదర్శనగర్, స్తంభంపల్లి, వసంతపురం, దూపకుంట, గాడిపల్లి, బొల్లికుంటలోని చెరువుల వద్ద మహిళలు భారీగా గుమిగూడి రాత్రి పొద్దుపోయే వరకూ బతుకమ్మ ఆటాపాటలతో సందడి చేశారు. కార్పొరేటర్లు బైరబోయిన ఉమ, వేల్పుగొండ సువర్ణ, సోమిశెట్టి ప్రవీణ్, దిడ్డి కుమారస్వామి, గద్దె బాబు ఏర్పాట్లను పరిశీలించారు. అలాగే, మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు గంటా రవికుమార్ అండర్ రైల్వే గేటు ప్రాంతంలోని శివనగర్, ఖిలావరంగల్‌లోని సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు. నల్లబెల్లి మండలవ్యాప్తంగా బతుకమ్మ వేడుకలు వైభవంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి నల్లబెల్లిలోని తన స్వగృహంలో కుటుంబ సభ్యులతో కలిసి తీరొక్క పూలతో బతుకమ్మ పేర్చారు. కాశీబుగ్గ 19వ డివిజన్ దుస్సకుంట సమీపంలో, పద్మనగర్ చిన్నవడ్డేపల్లి చెరువు సమీపంలో బతుకమ్మ ఆడారు. మేయర్ గుండు సుధారాణి పాల్గొని మహిళలతో కలిసి బతుకమ్మ పాటలు పాడారు. 3వ డివిజన్‌లోని కొత్తపేట, ఆరెపల్లి, రాఘవేంద్ర ఆర్టీసీ కాలనీలో బతుకమ్మ సంబురాలు నిర్వహించారు. పైడిపల్లిలో కార్పొరేటర్ జన్ను షిభారాణి, రైతుబంధు సమితి జిల్లా అధ్యక్షురాలు ఎల్లావుల లలితాయాదవ్ పాల్గొన్నారు. 14వ డివిజన్ మణికంఠకాలనీ, ఎస్‌ఆర్‌నగర్, బాలాజీనగర్, ఎన్టీఆర్‌నగర్, సుందరయ్యనగర్‌లో మహిళలు పెద్ద ఎత్తున తరలివచ్చి బతుకమ్మ ఆడారు. ఓసిటీ క్లబ్ హౌస్, కాశీబుగ్గ సొసైటీకాలనీలో పెద్ద ఎత్తున సద్దుల బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్నారు.

నర్సంపేటలో పెద్ద బతుకమ్మను ట్రాక్టర్ సహాయంతో తెస్తున్న ప్రజలు

ఖిలావరంగల్: కోటలో సద్దుల బతుకమ్మ ఆటాపాటలతో సందడి చేస్తున్న మహిళలు

గిర్మాజీపేట: బతుకమ్మతో నరేందర్–వాణి దంపతులు

ఖానాపురంలో..

వర్ధన్నపేట పట్టణంలో..

పర్వతగిరి: బతుకమ్మలలో వెళ్తున్న మహిళలు

గిర్మాజీపేట: సాయినగర్‌కాలనీలో..

రాయపర్తి: వెంకటేశ్వరపల్లిలో..

సంగెం: బతుకమ్మలతో బయల్దేరిన మహిళలు

నెక్కొండ చెరువు వద్ద..

గీసుగొండ: మరియపురంలో..

నర్సంపేట రూరల్ : గురిజాలలో..

చెన్నారావుపేట: బతుకమ్మలతో వెళ్తున్న మహిళలు

కాశీబుగ్గ: కనకదుర్గామాత ఆలయంలో..

ఉర్సు రంగలీలా మైదానంలో..

దుగ్గొండి: మండలకేంద్రంలో..

దాండియా ఆడుతున్న నన్నపునేని నరేందర్

ఘనంగా దాండియా వేడుకలు

వరంగల్ చౌరస్తా, అక్టోబర్ 10: వరంగల్ అండర్‌బ్రిడ్జి వద్ద ఉన్న నాగకన్య మందిరంలో సిక్వాల్ బ్రాహ్మణ్ మార్వాడీ సమాజ్ ఆధ్వర్యంలో గురువారం దాండియా వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందాడ భవన్‌లో ఏర్పాటు చేసిన భవాని నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వరంగల్ తూర్పు మాజీ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహిళలతో కలిసి మార్వాడీ సంప్రదాయ నృత్యమైన దాండియా ఆడారు. అనంతరం నిర్వాహకులు నన్నపునేనని శాలువాతో సత్కరించారు.

బాలుడిని కాపాడిన శానిటరీ ఇన్‌స్పెక్టర్

నాగరాజు

నర్సంపేట, అక్టోబర్ 10: బతుకమ్మ ఆట స్థలం వద్ద మాదన్నపేట పెద్ద కాల్వలో నీటమునిగిన ఓ బాలుడిని శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు కాపాడాడు. అంగడి మైదానంలో సంజీవని అనాథ్రశమం ఎదురుగా ఉన్న కాల్వలో బాలుడు పడిపోయి చేతులు పైకెత్తి అరుస్తున్నాడు. సమీపంలో ఉన్న శానిటరీ ఇన్‌స్పెక్టర్ నాగరాజు గమనించి వెంటనే నీటిలో దూకాడు. బాలుడు రాజు(8) షర్ట్ కాలర్‌ను పట్టుకుని గట్టుమీదకు తీసుకొచ్చాడు. బాలుడిని కాపాడిన మున్సిపల్ అధికారిని తల్లిదండ్రులు, మున్సిపల్ చైర్‌పర్సన్ గుంటి రజినీకిషన్ అభినందించారు.

బాధ్యతలు స్వీకరించిన సీఐలు

షుకూర్, మహేందర్

గిర్మాజీపేట/గీసుగొండ, అక్టోబర్ 10: ఇంతెజార్‌గంజ్ సీఐగా షుకూర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన సీఐ మచ్చ శివకుమార్ వరంగల్ సీసీఎస్‌కు బదిలీపై వెళ్లారు. హనుమకొండ ట్రాఫిక్ సీఐగా పని చేసిన షుకూర్ విధుల్లో చేరారు. అలాగే, గీసుగొండ సీఐగా మహేందర్ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన బాబులాల్ బదిలీపై వరంగల్ టాస్క్‌ఫోర్స్‌కు వెళ్లారు. సీసీఎస్‌లో పని చేస్తున్న మహేందర్‌కు బదిలీపై వచ్చారు.

విశ్వహిందూ పరిషత్ సభ్యులపై దాడికి యత్నం

విశ్వహిందూ పరిషత్ సభ్యులతో వాగ్వాదం చేస్తున్న ముస్లింలు

గిర్మాజీపేట, అక్టోబర్ 10: మండిబజార్ చార్‌బౌళీ ప్రాంతంలో గోవులను బంధించి ఎందుకు వధిస్తున్నారని ప్రశ్నించిన విశ్వహిందూ పరిషత్ సభ్యులపై ముస్లింలు చేయిచేసుకొని కర్రలతో దాడికి యత్నించిన దృశ్యాలు గురువారం సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ మేరకు విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఇంతెజార్‌గంజ్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం.

జీవంజి దీప్తికి సన్మానం

దీప్తికి పుష్పగుచ్ఛం ఇస్తున్న తహసీల్దార్

పర్వతగిరి, అక్టోబర్ 10: పారాలింపిక్స్‌లో కాంస్య పతకం సాధించిన జీవంజి దీప్తిని ఆమె స్వగ్రామమైన కల్లెడలో గురువారం తహసీల్దార్ వెంకటస్వామి కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. కల్లెడ కీర్తిప్రతిష్టలను ప్రపంచ స్థాయిలో చాటిచెప్పిన దీప్తిని, ఆమె తల్లిదండ్రులు ధనలక్ష్మి, యాదగిరిని శాలువాతో సన్మానించారు.

విద్యార్థినికి బాలిరెడ్డి ఆర్థిక సాయం

గీసుగొండ, అక్టోబర్ 10: మచ్చాపురానికి చెందిన నమిండ్ల సుష్మాస్వరాజ్ నీట్ ఫలితాల్లో ర్యాంకు సాధించి ఎంబీబీఎస్‌లో ప్రభుత్వ కళాశాలలో సీటు పొందింది. ఈ సందర్భంగా గురువారం నిర్మల బైడింగ్ అధినేత, మరియపురం మాజీ సర్పంచ్ అల్లం బాలిరెడ్డి విద్యార్థినిని సన్మానించి, రూ. 25 వేల ఆర్థిక సాయం అందించారు. సుష్మాస్వరాజ్ వైద్య విద్య పూర్తయ్యే వరకూ ఏటా రూ. 25 వేల చొప్పున ఆర్థిక సాయం అందిస్తానని ఆయన హామీ ఇచ్చారు. అలాగే, సుష్మాస్వరాజ్‌ను ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి హనుమకొండలోని తన నివాసంలో సన్మానించారు. మంచి ర్యాంకు సాధించి ప్రభుత్వ కళాశాలలో చదువుకునే అవకాశం రావడం సంతోషకరమన్నారు.

బొడ్రాయి ప్రతిష్ఠాపన కరపత్రాల ఆవిష్కరణ

గిర్మాజీపేట, అక్టోబర్ 10: వరంగల్ ఏకశిలానగర్‌లో ఈ నెల 14, 15, 16వ తేదీల్లో నిర్వహించనున్న బొడ్రాయి ప్రతిష్ఠాపన కరపత్రాలను మాజీ ఎమ్మెల్యే నరేందర్ గురువారం ఆవిష్కరించారు. ఈ మేరకు బొడ్రాయి కమిటీ సభ్యులు శివనగర్‌లోని నరేందర్ ఇంటికి వెళ్లి ఆహ్వానించారు. అనంతరం రతన్ టాటా ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షిస్తూ ఆయన కుటుంబ సభ్యులకు నన్నపునేని తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

దుర్గామాతగా కాశీవిశాలాక్షి

గిర్మాజీపేట, అక్టోబర్ 10: స్టేషన్‌రోడ్‌లోని కాశీవిశ్వేశ్వరస్వామి దేవస్థానం (ఆకారపు వారి గుడి)లో దుర్గాష్టమి సందర్భంగా ఆలయ ప్రధానార్చకుడు లంకా శివకుమార్ గురువారం అన్నపూర్ణ విశాలాక్షి అమ్మవారిని దుర్గామాతగా అలంకరించి పూజలు అందించారు.

బిందు సేద్యంతో అధిక దిగుబడి: కలెక్టర్

ఖిలావరంగల్, అక్టోబర్ 10: తక్కువ నీటితో అధిక దిగుబడి సాధించేందుకు బిందు సేద్యం ఎంతగానో ఉపయోగపడుతుందని కలెక్టర్ సత్య శారద అన్నారు. ఖిలావరంగల్ మండలం స్తంభంపల్లిలో బిందు సేద్యంతో సాగు చేసిన పంటలను గురువారం ఆమె పరిశీలించారు. డ్రిప్ కోసం దరఖాస్తు చేసుకున్న రైతులకు వెంటనే మంజూరు చేయాలని అధికారులను ఆదేశించారు. బిందు సేద్యంపై రైతులకు అవగాహన కల్పించేలా సదస్సులు, సమావేశాలు నిర్వహించాలని ఉద్యాన శాఖ అధికారులకు సూచించారు. కార్యక్రమంలో డీహెచ్‌వో సంగీతలక్ష్మి, ఉద్యాన అధికారి తిరుపతి, మైక్రో ఇరిగేషన్ ఇంజినీర్ రాంచరణ్ పాల్గొన్నారు.

కూరగాయల సాగుపై దృష్టి సారించాలి

గీసుగొండ: రైతులు కూరగాయల సాగుపై దృష్టి సారించాలని కలెక్టర్ సత్య శారద సూచించారు. మండలంలోని కోనాయిమాకులలో ఈజీఎస్‌లో సాగు చేస్తున్న కూరగాయలు, పండ్ల తోటలను గురువారం ఆమె పరిశీలించారు. ఉపాధి హామీ పథకంలో కూరగాయలు, పండ్ల తోటలు సాగు చేసుకునేందుకు రైతులకు సబ్సిడీ రూపంలో మొక్కలు, పరికరాలు అందజేస్తున్నారని తెలిపారు. కూరగాయలను అంతర పంటగా సాగు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీవో కమలాకర్, ఎంపీవో ప్రభాకర్, ఏపీవో చంద్రకాంత్ హార్టికల్చర్ అధికారులు పాల్గొన్నారు.

ఖిలావరంగల్: స్తంభంపల్లిలో రైతులతో మాట్లాడుతున్న కలెక్టర్ సత్య శారద

చికిత్స పొందుతూ రైతు మృతి

చెన్నారావుపేట, అక్టోబర్ 10: రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మండలకేంద్రానికి చెందిన రైతు మండల మల్లయ్య(63) చికిత్స పొందుతూ గురువారం మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 8న మల్లయ్య సైకిల్‌పై వస్తుండగా జల్లి గ్రామానికి చెందిన రబ్బాని బైక్‌పై వస్తూ ఢీకొట్టాడు. తీవ్రంగా గాయపడిన మల్లయ్యను హనుమకొండలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడి కుమారుడు రమేశ్ ఫిర్యాదు మేరకు రబ్బానిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజేశ్‌రెడ్డి తెలిపారు.

రావణవధకు ఏర్పాట్లు

కరీమాబాద్, అక్టోబర్ 10: రంగశాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో ఈ నెల 12న నిర్వహించనున్న రావణవధకు ఏర్పాట్లు చేసినట్లు కమిటీ అధ్యక్షుడు గుండు పూర్ణచందర్ తెలిపారు. ఈ మేరకు గురువారం రంగశాయిపేటలోని మహంకాళి గుడి ఆవరణలో కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో దసరా ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి దామెరకొండ కరుణాకర్, ప్రతినిధులు ముత్తినేని రామ్మూర్తి, కొక్కొండ భాస్కర్, పరికిపండ్ల రాజేశ్వర్‌రావు, బీవీ రామకృష్ణప్రసాద్, మండల లక్ష్మయ్య, కంచ రమేశ్, బజ్జూకి వీరేశం, పాకాల మనోహర్, పస్తం భిక్షపతి, కత్తెరపల్లి వేణు, ఏలుగు అశోక్, పూసల కిరణ్, గుండు నవీన్‌కుమార్, దవునూరి వెంకటేశ్వర్లు, కన్నెబోయిన కుమార్, ఆడెపు రఘు, ఇట్టబోయిన కుమార్ పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న కమిటీ సభ్యులు

కాలనీ అపరిశుభ్రతపై స్థానికుల ఆందోళన

వర్ధన్నపేట, అక్టోబర్ 10: వర్ధన్నపేట మున్సిపాలిటీ పరిధిలోని వడ్డెర కాలనీవాసులు గురువారం ఆందోళన చేశారు. ఫిరంగిగడ్డలోని వడ్డెర కాలనీలో డ్రైనేజీలను అధికారులు శుభ్రం చేయించడంలో పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాలనీ రోడ్లలో పిచ్చిమొక్కలు, గడ్డి పెరిగిపోవడం వల్ల విష పురుగులు ఇండ్లలోకి వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనేకసార్లు కౌన్సిలర్, అధికారులకు విన్నవించినా ఎలాంటి ఫలితం లేకుండా పోతున్నదని వాపోయారు. వెంటనే అధికారులు స్పందించి కాలనీని శుభ్రం చేయించాలని బొంత రవి, ఆలకుంట సుధాకర్, యాకయ్య, శ్రీను, కోమల, ఐలమ్మ, కమలమ్మ కోరారు.

ఆందోళన చేస్తున్న స్థానికులు

మేయర్‌ను కలిసిన దసరా ఉత్సవ సమితి

కాశీబుగ్గ, అక్టోబర్ 10: కాశీబుగ్గ పద్మనగర్ చిన్నవడ్డేపల్లి చెరువు వద్ద నిర్వహించనున్న దసరా ఉత్సవాలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని ఉత్సవ సమితి నాయకులు కోరారు. గురువారం మేయర్ గుండు సుధారాణిని కలిసి ఆహ్వానపత్రిక అందించి శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో సమితి అధ్యక్షుడు దూపం సంపత్, కన్వీనర్ బయ్యాస్వామి, ప్రధాన కార్యదర్శి సముద్రాల పరమేశ్వర్, మాజీ కార్పొరేటర్ ఓని భాస్కర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్లపెల్లి రాజ్‌కుమార్, గోరంటల మనోహర్, రాజు, వెలిశాల బాబు, మార్త ఆంజనేయులు, రాచర్ల శ్రీనివాస్, సిద్దోజు శ్రీనివాస్, థామస్, రామ యాదగిరి, చంద్రశేఖర్, చింతం రాజు పాల్గొన్నారు.

నేడు డీఈవో ఆఫీసులో రిపోర్ట్ చేయాలి

గిర్మాజీపేట, అక్టోబర్ 10: డీఎస్సీ–2024లో జిల్లా నుంచి 252 మంది టీచర్ ఉద్యోగాలకు ఎంపికై నియామక పత్రాలు బుధవారం అందుకున్నారు. వీరంతా శుక్రవారం డీఈవో కార్యాలయంలో రిపోర్ట్ చేయాలని డీఈవో ఎం జ్ఞానేశ్వర్ సూచించారు.

దసరాను ప్రశాంతంగా జరుపుకోవాలి

నల్లబెల్లి, అక్టోబర్ 10: దసరా వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలని నర్సంపేట రూరల్ సీఐ సాయిరమణ తెలిపారు. గురువారం ఆయన మండలకేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రావణవధ కార్యక్రమం నిర్వహించనున్న స్థలాన్ని పరిశీలించి సూచనలు చేశారు. ఆయన వెంట ఎస్సై ప్రశాంత్‌బాబు, నిర్వాహకులు ఉన్నారు.

నేడు ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు శంకుస్థాపన

ఖిలావరంగల్, అక్టోబర్ 10: అంతర్జాతీయ స్థాయి సౌకర్యాలతో అత్యంత ప్రామాణికమైన విద్యను అందించాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌లకు శంకుస్థాపన చేస్తున్నదని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి గురువారం టెలికాన్ఫరెన్స్ ద్వారా వెల్లడించారు. మొదటి దశలో రాష్ట్రంలోని 28 నియోజకవర్గాలకు అవకాశం వచ్చిందని, ఇందులో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని రంగశాయిపేటలో శుక్రవారం రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ శంకుస్థాపన చేయనున్నట్లు పేర్కొన్నారు.

యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్

వేలం కోసం బహిరంగ ప్రకటన
తాకట్టు బంగారు ఆభరణాల ఆస్తుల ఇ–వేలం కోసం బహిరంగ ప్రకటన

దిగువ ఖాతాలలో తాకట్టుపెట్టిన బంగారు ఆభరణాల బహిరంగ వేలాన్ని దిగువ తెలిపిన బ్రాంచ్ వద్ద యాక్సిస్ బ్యాంక్ నిర్వహించుటకు ప్రతిపాదించిందని నిర్దేశిత రుణగ్రహీతలకు మరియు సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయడమైనది. దిగువ తెలిపిన రుణగ్రహీతలు సెక్యూరిటీ నిమిత్తం బ్యాంక్ పేరున బంగారు ఆభరణాలు (బంగారు రుణ సౌకర్యం) తాకట్టుపై యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్ నుండి రుణ సదుపాయాలను వినియోగించుకున్నారు. వినియోగించుకున్న బంగారు రుణ సౌకర్యం నిమిత్తం తమ బకాయి మొత్తాలను చెల్లించాల్సిందిగా రుణగ్రహీతలు/హామీదార్లను కోరుతూ రుణగ్రహీతలకు/హామీదార్లకు డిమాండ్ నోటీస్‌లు జారీ చేశారు. అయితే రుణగ్రహీతలు/హామీదార్లు బకాయి రుణ మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున తాకట్టు ఇన్‌వోక్ చేయుట బ్యాంక్‌కు తప్పనిసరి అయింది. మరియు ఆస్తి షెడ్యూల్‌లో మరింతగా వివరించిన తాకట్టు బంగారు ఆభరణాలను "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలాగే మరియు అక్కడ ఏమున్నదో అదే మరియు రీకోర్స్ పద్ధతి లేని విధంగా" తేది: **21 అక్టోబర్, 2024న మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం. మధ్య** (ఇ–వేలం సమయం) ఇ–వేలం అమ్మకం నిర్వహించుటకు ప్రతిపాదించబడినది. **రుణగ్రహీతలు మరియు బకాయి మొత్తం వివరాలు:**

క్ర.సం.	బ్రాంచ్ పేరు	రుణ A/c నెం.	వినియోగదారు పేరు	బకాయి మొత్తం	డిమాండ్ నోటీస్ తేది	స్థూల బరువు	నికర బరువు
1	పరకాల TG	xxxxxxxxxxxxx2860	గడల శ్రావణ్ కుమార్	159698.9	24–సెప్టెంబర్–24	40.3	38.25
2	పరకాల TG	xxxxxxxxxxxxx8878	బొల్లారపు రమేష్	138070.6	24–సెప్టెంబర్–24	29	28.35
3	భూపాలపల్లి C0890 TG	xxxxxxxxxxxx4276	కోల వినయ్	133742.3	24–సెప్టెంబర్–24	27.2	25.3
4	జనగాం WAR TG	xxxxxxxxxxxx2136	స్వర్గం రాజ్‌కుమార్	147997	22–జూన్–24	30	27

ఎటువంటి ముందస్తు నోటీసు లేకుండా ఖాతాను తొలగించుటకు/ వేలం తేదీని మార్చుటకు యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్‌కు అథారిటీ కలదు. వేలం ఆన్‌లైన్‌లో **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)లో **మ॥ 12.30 గం. నుండి మ॥ 3.30 గం.** మధ్య నిర్వహించబడును. సవివరమైన నియమనిబంధనల కొరకు వెబ్‌సైట్ **https://gold.samil.in** (ఆన్‌లైన్ వెండార్ యొక్క వెబ్‌సైట్)కు లాగిన్ కావలెను.

అధీకృత అధికారి, యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్.

సంస్కృతీ సంప్రదాయాలను కాపాడాలి: దొంతి

నర్సంపేట రూరల్ : నాగుర్లపల్లిలో బతుకమ్మతల్లి విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

నర్సంపేటరూరల్/నెక్కొండ, అక్టోబర్ 10: తెలంగాణ సంస్కృతీ సంప్రదాయాలను ప్రతి ఒక్కరూ కాపాడాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పిలుపునిచ్చారు. నర్సంపేట మండలంలోని నాగుర్లపల్లి శివారులో దివంగత సినీగేయ రచయిత కందికొండ యాదగిరి జ్ఞాపకార్థం అతడి కుటుంబ సభ్యులు కందికొండ శ్రీధర్–కవిత దంపతుల ఆర్థిక సాయంతో ఏర్పాటు చేసిన బతుకమ్మతల్లి విగ్రహాన్ని గురువారం ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ కందికొండ రజిత–రాజహంస, కాంగ్రెస్ పట్టణ, మండల అధ్యక్షులు బత్తిని రాజేందర్, బానోత్ లక్ష్మణ్‌నాయక్, నాయకులు పాల్గొన్నారు. అలాగే, నెక్కొండ మండలం చంద్రుగొండలో బక్కి ఎల్లమ్మ జ్ఞాపకార్థం ఆమె కుమారులు మాజీ జడ్పీటీసీ బక్కి కవితా అశోక్, బక్కి రాజేందర్, బక్కి నరేశ్ ఏర్పాటు చేసిన బతుకమ్మతల్లి విగ్రహాన్ని దొంతి మాధవరెడ్డి ఆవిష్కరించారు. కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నెక్కొండ మార్కెట్ కమిటీ చైర్మన్ రావుల హరీశ్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కి అశోక్, పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, నాయకులు పాల్గొన్నారు. అలాగే, ఎమ్మెల్యే నర్సంపేట మండలం మాదన్నపేట శివారు పెద్దకాల్వపై కుంగిన లో–లెవల్ వంతెనను పరిశీలించారు. వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం: 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANGAL 9182777556

JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565